బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

స్వరాష్ట్ర సాధనోద్యమానికి దిక్సూచి జయశంకర్

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ/హసన్‌పర్తి, ఆగస్టు 6 : స్వరాష్ట్ర సాధనోద్యమానికి దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం బాలసముద్రం లోని పార్టీ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సార్ స్మృతి వనం (ఏకశిల పార్కు)లోని జయశంకర్ విగ్రహానికి పూలమాల వేశారు. భీమారం లోని జయశంకర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళుల ర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలం గాణే శ్వాస, ధ్యాసగా జీవించిన మహనీయుడు జయశంకర్ చూపినబాటలో పయనిస్తా మన్నారు. కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్‌రావు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, మైనార్టీ నాయకుడు నయీ మొద్దీన్, రవీందర్‌రావు, జానకీరాములు, రామ్మూర్తి, బుద్దె వెంకన్న, సురాషి మహేశ్, రాకేశ్ యాదవ్, 55 డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, ఆత్మ మాజీ చైర్మన్ చంద్రమోహన్, నాయకులు చింతల లక్ష్మణ్, విక్టర్‌బాబు, సురేశ్, శ్రీను పాల్గొన్నారు.

హసన్‌పర్తి : భీమారంలో నివాళులర్పిస్తున్న వినయ్‌భాస్కర్

ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్

వరంగల్, ఆగస్టు 6 : తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత జయశంకర్ అని మేయర్ గుండు సుధారాణి కొనియాడారు. కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడారు. ఇన్‌చార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, సిటీ ప్లానర్ శైలజ, టీపీఆర్‌వో కోలా రాజేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఏసీపీ ఖలీల్, జేఏవో జగదీశ్వరి, సూపరింటెండెంట్ బాకం సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. డీఎం హెచ్‌వో సాంబశివరావు తన కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మేయర్ గుండు సుధారాణి

పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల బహూకరణ

ఐనవోలు: పంథిని జడ్పీ పాఠశాలకు ఎమ్మెల్యే నాగరాజు రెండు సీలింగ్ ఫ్యాన్లను బహూకరించారు. మంగళవారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడి మల్లేశం హెచ్ఎం ఆనందంకు అందజేశారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that Mr. Kalakotla Mohan, S/o. Mr. Kalakotla Komaraiah is proposing to mortgage the below mentioned property in favor of my client RBL Bank Ltd., having one of its office at Ameerpet, Hyderabad. This notice is caused calling for any claims, objections whatsoever in this regard. In the event of any such claim/objection etc., they may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage, treating that no claims, objections or disputes on the said property. Thereafter, no claims are entertained.

SCHEDULE OF PROPERTY

All that the House with open place bearing No. 40-6-89 (New), H.No.6-58/1 (G.P.Number), admeasuring 811.57 Sq.yards or 658.55 Sq.meters, situated at Mamnoor Village, beside IPC Church, Khila (Fort) - Warangal Mandal (previously Hanamkonda Mandal), Warangal Urban District within the limits of Greater Warangal Municipal Corporation, Telangana and bounded by:- North: 20' Wide Road, South: Open Land of Kalakotla Komaraiah, East: 8' Wide Road, West: Open Land of Enumula Kumara Swamy.

Sd/- **K. RAJA GOPAL REDDY**
& Associate Advocates
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park, Hyderaguda, Hyderabad-29,
040-23210728, 9866313940.

PUBLIC NOTICE

On request of my client Venumuddala Sanjeeva Reddy, S/o. Ram Reddy, R/o. H.No. 2-10-288 to 291/E/504, GMR Brindavanam, Waddepalle, Hanamkonda it is hereby informed to the general public that my client has lost the document No's 2541/1996 registered at S.R.O. Warangal in respect of All the House property bearing No. 3-10-229 admeasuring 355.00 Sq.Yards or 296.81 Sq.Mtrs situated at Reddy Colony, Hanamkonda, while my client went to Kotak Mahindra Bank, Warangal and he lost his original registered sale deed vide document No.2541/1996 at J.P.N Road. If anybody finds the original documents, they may handover the same to below mentioned address. If anybody misuses the aforesaid original document, the same shall be void and shall be liable to be prosecuted as per law.

Sd/- **P. ARAVIND** B.Sc., L.L.B,
Advocate,
H.No: 8-11-180, P.N.B Lane, J.P.N Road,
Warangal – 506002 Cell: 98491 52264

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **YELA SATYA RANI** (Before marriage), shall hence forth be changed as **BATTULA PADMA SREE** W/o **BATTULA BHASKAR** (After marriage) H.No.10-12-12, Girmajipet, Warangal (Mdl) & Dist.T.S 506002. for all future purpose.
NTW-000

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

CHANGE OF NAME

★I, **SARALA CHOUDAVARAPU** (Old Name), R/o H.No. 1-7-1545, Flat No. 305, Road No.7, Advocates Colony, Hanamkonda - 506001. Have changed my Name as **MUNUKUNTLA SARALA W/o CHOUDAVARAPU LINGA MURTHY.**
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కాజీపేట : చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఫ్లెక్సీ వద్ద నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భీమదేవరపల్లి : ముల్కనూరులో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

పరకాల : జయశంకర్ చిత్రపటం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత రామకృష్ణ, పాలకవర్గ సభ్యుల నివాళులు

సార్ ఆలోచనలు కింది స్థాయికి తీసుకెళ్లాలి

- అదే జయశంకర్‌కు నిజమైన నివాళి
- మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్

హనుమకొండ, ఆగస్టు 6 : ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆలోచనలు కింది స్థాయికి తీసుకెళ్లి ప్రజలను జాగృతం చేయడమే ఆయనకు నిజమైన ఘన నివాళి అని మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ స్మృతి వనం (ఏకశిల పార్కు) లోని సార్ విగ్రహానికి బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు, నీళ్లు, నిధులు, నియామకాలపై విస్తృతంగా పరిశోధనలు చేసి సమాజాన్ని చైతన్యవంతం చేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. శ్రీకృష్ణ కమిషన్, ప్రణబ్ ముఖర్జీ కమిటీ ఎదుట తన వాదనలు వినిపించారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సార్ సేవలు చిరస్మరణీయమన్నారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్, సీపీవో సత్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఏకశిలా పార్కులో జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, కలెక్టర్ ప్రావీణ్య

జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆర్ఎం విజయభాను

ఆర్ఎం ఆఫీస్‌లో..

హనుమకొండ చౌరస్తా: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఆర్టీసీ ఆర్ఎం ఆఫీస్‌లో నిర్వహించారు. సార్ చిత్రపటానికి రీజినల్ మేనేజర్ విజయభాను పూలమాల వేసి నివాళులర్పించారు. డిప్యూటీ ఆర్ఎం భాను కిరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భాస్కర్ పాల్గొన్నారు.

హనుమకొండ : కలెక్టరేట్‌లో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్‌వో వైవీ గణేశ్ పాల్గొన్నారు.

కాజీపేట: కాజీపేట చౌరస్తాలో జయశంకర్ జయంతిని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నార్లగిరి రమేశ్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. నాయకులు పాలడుగుల శివకుమార్, సుంచు అశోక్, భిక్షపతి, తండ మల్ల వేణు, బైరి ప్రభాకర్, సయ్యద్ సర్వర్, హుస్సేన్, పడిదల శేఖర్ పాల్గొన్నారు.

సుబేదారి : హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో అదనపు డీసీపీ రవి, పలువురు పోలీసు అధికారులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదనపు డీసీపీ సురేశ్‌కుమార్, ఏసీపీలు అనంతయ్య, డేవిడ్‌రాజ్, ఏవో రామకృష్ణ పాల్గొన్నారు.

సుబేదారి : నివాళులర్పిస్తున్న పోలీస్ అధికారులు

ఆత్మకూరు : సార్ స్వగ్రామం అక్కంపేటలో జయశంకర్ విగ్రహానికి మండల ప్రత్యేకాధికారి రాజేందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బీరం సునంద– సుధాకర్‌రెడ్డి, గోపు మల్లికార్జున్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు ముద్దం సాంబయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ముద్దం కృష్ణంరాజు, బీఆర్ఎస్ నాయకులు నాగెల్లి రాజు, మాదాసి కృష్ణ పాల్గొన్నారు.

దామెర : మండల పరిషత్ కార్యాలయంతో పాటు ఓగులాపురం, దామెర గ్రామాల్లో జయశంకర్ చిత్రపటానికి మండల ప్రత్యేకాధికారి బాలరాజు, మాజీ ఎంపీపీ కాగితాల శంకర్ పూలమాలలు వేసి స్వీట్లను పంచిపెట్టారు. పంచాయతీ కార్యదర్శులు నరేశ్, మనోహర్, ఏపీవో శారద, విష్ణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : ముల్కనూరులో సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బండి కుమార్, ఉపాధ్యాయుడు తాళ్ల వీరేశం, కాంగ్రెస్ నాయకులు చిట్టంపల్లి ఐలయ్య, ఆదరి రవీందర్, కొలుగూరి రాజు, చంద్రశేఖర్‌గుప్తా, ఎదులాపురం అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

పరకాల : మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితా రామకృష్ణ ఆధ్వర్యంలో, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణకు జీవితాన్ని అంకితం చేసిన జయశంకర్

హనుమకొండ సబర్బన్ : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. జయశంకర్ 90వ జయంతి సందర్భంగా హనుమకొండలోని విద్యుత్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డైరెక్టర్లు అశోక్ కుమార్, సదర్‌లాల్, మధుసూదన్ పాల్గొన్నారు.

కమలాపూర్ : మండలంలోని కమలాపూర్, ఉప్పల్, శనిగరం, గూడూరు, అంబాల, కానిపర్తి, కన్నూరు, మర్రి పెల్లిగూడెం గ్రామాలతో పాటు తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో సార్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి, ఎంపీడీవో బాబు, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీవో రవి పాల్గొన్నారు.

'ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం'

శాయంపేట : తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ పథకంలో ఇళ్లు కట్టిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేటలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన బిడ్డలపై పెట్టిన కేసులను ఎత్తివేయనున్నట్లు తెలిపారు. తహసీల్‌లో తహసీల్దార్ సుభాషిణి జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. శాయంపేట సెంటర్‌లో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, పోతు రమణారెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండలాధ్యక్షుడు పొడిశెట్టి గణేశ్, బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకుడు అరికిల్ల వెంకట్, కూతాటి రమేశ్, నవోదయ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అక్కంపేటలో అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు

హనుమకొండ సబర్బన్ : నివాళులర్పిస్తున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ : నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్, డీఆర్‌వో

శాయంపేట : జయశంకర్ సార్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నేత శివ

నాటిన ప్రతి మొక్కను కాపాడాలి

ఎల్కతుర్తి/దామెర, ఆగస్టు 6 :'స్వచ్ఛదనం–పచ్చదనం'లో నాటిన ప్రతి మొక్కను కాపాడాలని మండల ప్రత్యేకాధికారి నాగేశ్వర్‌రావు చెప్పారు. మంగళవారం పెంచికల్‌పేట, కోతులనడుమ గ్రామాల్లో నీటి వసతిని పర్యవేక్షించి, మొక్కలు నాటారు. ఎంపీడీవో విజయ్‌కుమార్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, ఎంపీవో విమల, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుభాశ్‌రెడ్డి, నాయకులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సుకినె సంతాజీ, గోలి రాజేశ్వర్‌రావు, బొమ్మన పల్లి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. దామెర మండలంలోని వెంకటాపురం, సింగరాజుపల్లిలో పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు మొక్కలను నాటారు. గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేశారు. ఎస్సై కొంక అశోక్, మాజీ సర్పంచ్ పున్నం సంపత్ పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : పెంచికలపేటలో మొక్క నాటుతున్న ప్రత్యేకాధికారి, ఎంపీడీవో

దామెర : వెంకటాపురంలో మొక్కను నాటుతున్న సీఐ రంజిత్‌రావు

అందరూ భాగస్వాములు కావాలి

శాయంపేట: చీపుర్లు పట్టుకుని ఫొటోలు దిగడం కాదని.. పరిశుభ్రతను పాటించి విషజ్వరాలు ప్రబలకుండా చూసుకునే బాధ్యత అందరిది అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పచ్చదనం పెంచడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శాయంపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో 'స్వచ్ఛదనం– పచ్చదనం' లో భాగంగా మంగళవారం మొక్కలను నాటారు. అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద పారిశుద్ధ్య కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఇళ్లు, చుట్టూ పరిశుభ్రతను పాటించాలన్నారు. డీపీవో రమాకాంత్, తహసీల్దార్ సుభాషిణి, ఎంపీడీవో ఫణిచంద్ర, ఎంపీవో రంజిత్, నాయకులు పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బాసాని చంద్రప్రకాశ్, చల్లా చక్రపాణి, గాజర్ల అశోక్, దూదిపాల బుచ్చిరెడ్డి, అబ్బు ప్రకాశ్‌రెడ్డి, చిందం రవి, బుజ్జన్న పాల్గొన్నారు.

గద్దర్‌కు నివాళి

దామెర/శాయంపేట: పులుకుర్తిలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బండి అశోక్, జిల్లా అధ్యక్షుడు దండు రాజు గద్దర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పోతుల కొమ్మాలు, నూనె రాములు, మన్నె బాబురావు పాల్గొన్నారు. శాయంపేట బస్టాండ్ సెంటర్ వద్ద గద్దర్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరికిల్ల దేవయ్య, బీఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

ఆకాశ్‌లో 'అంతె' ప్రోగ్రాం ప్రారంభం

హనుమకొండ, ఆగస్టు 6 : ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్)లో అంతె –2024 (ఆకాశ్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్) ప్రోగ్రాంను వరంగల్ బ్రాంచిలో ప్రారంభిస్తున్నట్లు రీజినల్ సేల్స్ అండ్ గ్రోత్ హెడ్ భరత్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్ అమిత్ తెలిపారు. మంగళవారం హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న ఆకాశ్ ఇన్‌స్టిట్యూట్‌లో మాట్లాడారు. 'అంతె' ప్రోగ్రాం ప్రారంభించి 15 ఏళ్లు పూర్తయిందని, ఈ పరీక్ష అక్టోబర్ 19 నుంచి 27వ తేదీ వరకు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో జరుగుతుందన్నారు. anthe.aakash.ac.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని లేదా సమీపంలోని ఆకాశ్ కేంద్రంలో సంప్రదించాలన్నారు. పరీక్ష ఫీజు రూ.200 ఉంటుందన్నారు. ఈనెల 15వ తేదీలోగా నమోదు చేసుకొంటే రిజిస్ట్రేషన్ ఫీజులో 50శాతం తగ్గుతుందని తెలిపారు. 7వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు వంద శాతం స్కాలర్‌షిప్ పొందే అవకాశం ఉందన్నారు. అంతె –2024 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఏరియా బిజినెస్ మేనేజర్ కేవీ సుదర్శన్, బ్రాంచ్ హెడ్ ఆడెపు నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

'అంతె' ప్రోగ్రాం పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆకాశ్ ప్రతినిధులు

పోలీసులకు ప్రశంసా పత్రాలు

ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌కు ప్రశంసాపత్రం ఇస్తున్న డీజీపీ

సుబేదారి, ఆగస్టు 6 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పలువురు పోలీసు అధికారులకు మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ జితేందర్ ప్రశంశా పత్రాలు అందజేశారు. 2020లో హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో అప్పటి సీఐ శ్రీధర్‌రావు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ మల్లారెడ్డి, 2021లో మడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో అప్పటి సీఐ, ప్రస్తుత మామునూరు సీఐ రవికుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణరెడ్డి, 2016లో చెన్నారావుపేటలో జరిగిన హత్య కేసులో అప్పటి నర్సంపేట ఏసీపీ, ప్రస్తుత అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, ఎస్సై జగదీశ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మర్రి వాసుదేవరెడ్డి కోర్టుకు ఆధారాలు, వాదనలు వినిపించడంతో నిందితులకు జీవిత ఖైదు పడింది. ఈనేపథ్యంలో డీజీపీ సీఐలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

యువకుడిపై కేసు నమోదు

దామెర, ఆగస్టు 6 : యువతిని ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొంక అశోక్ మంగళవారం తెలిపారు. ఖమ్మం జిల్లా కూసుమంచి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెరకసింగారం గ్రామానికి చెందిన గౌని శ్రీకాంత్ (32) దామెర మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి కొన్ని సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. శ్రీకాంత్ యువతికి మాయ మాటలు చెప్పి లైంగికదాడి చేశాడు. యువతి తీరా పెళ్లిముచ్చట ఎత్తేవరకు శ్రీకాంత్ నిరాకరించడమే కాకుండా వేధింపులకు గురి చేశాడు. దీంతో ఆ యువతి దామెర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మెపా మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్

కమలాపూర్, ఆగస్టు 6 : ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) మండలాధ్యక్షుడిగా మౌటం శ్రీనివాస్‌ను ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాం, రాష్ట్ర కార్యదర్శులు రామకృష్ణ, చిరంజీవి, రాజు, జిల్లా గౌరవాధ్యక్షుడు రాణా ప్రతాప్‌కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

13 నుంచి దూరవిద్య పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 6 : కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్య బీఎల్ఎస్సీ (ఎక్స్ విద్యార్థులు) పరీక్ష టైం టేబుల్‌ను పరీక్షల నియంత్రణాధికారి నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి నరేందర్ విడుదల చేశారు. 13న మొదటి పేపర్, 16న రెండో పేపర్, 19న మూడో పేపర్, 21న నాలుగో పేపర్, 23న ఐదో పేపర్, 27న ఆరో పేపర్, 29న ఏడో పేపర్, ప్రాక్టికల్స్ 30న ఉంటాయన్నారు. బీఎల్ఎస్సీ (మొదటి సెమిస్టర్) పరీక్షలు 13న మొదటి పేపర్, 16న రెండో, 19న మూడో పేపర్, 21న నాలుగో పేపర్ మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల మధ్య ఉంటాయని తెలిపారు. ఎంఎస్‌డబ్ల్యూ (చివరి సంవత్సరం) మొదటి పేపర్ 17న, రెండో పేపర్ 20న, మూడో పేపర్ 24న, నాలుగో పేపర్ 28న, ఐదో పేపర్ 30న, ఆరో పేపర్ సెప్టెంబర్ 2న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు ఉంటాయని వివరించారు.

ఇద్దరు ఏఈవోల బదిలీ

శాయంపేట, ఆగస్టు 6 : మండలంలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు ఇద్దరు బదిలీ అయ్యారు. ప్రగతిసింగారం క్లస్టర్ ఏఈవోగా పనిచేస్తున్న మహ్మద్ రజా, పెద్దకోడెపాక ఏఈవో శివ బదిలీ జరిగింది. రజా పరకాల మండలం వెల్లంపల్లికి, శివ నల్ల బెల్లికి బదిలీ అయ్యారు.

17 వరకు డిగ్రీ ఇన్‌స్టంట్ ఎగ్జామ్ ఫీజు గడువు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 6 : కేయూ పరిధిలోని డిగ్రీ 6వ సెమిస్టర్‌లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయినవారికి ఇన్‌స్టంట్ పరీక్ష ఫీజు నోటిఫికేషన్‌ను పరీక్షల నియంత్రణాధికారి నర్సింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి తిరుమలదేవి విడుదల చేశారు. ఈ నెల 12లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని, 17న మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రయాణికులు ఆర్టీసీని ఆదరించాలి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 6 : ప్రయాణికులు ఆర్టీసీని మరింతగా ఆదరించి సురక్షితంగా ప్రయాణించాలని ఆర్టీసీ ఆర్ఎం విజయభాను అన్నారు. మంగళవారం హనుమకొండ బస్‌స్టేషన్‌లో హనుమకొండ, వరంగల్–1, 2 డిపోలకు సంబంధించిన డీలక్స్ బస్సుల మహిళా ప్రయాణికుల లక్కీడ్రాను హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తీశారు. హనుమకొండ కుమార్‌పల్లికి చెందిన ప్రయాణికురాలు గీతకు ఆర్ఎం బహుమతి అందజేశారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఓ) భానుకిరణ్, వరంగల్–2 డీఎం జ్యోత్స్న, హనుమకొండ బస్‌స్టేషన్ ఏఎంటి స్వామి, ట్రాఫిక్ సూపర్‌వైజర్స్ నజియా సుల్తానా, జ్యోత్స్న, హనుమకొండ డిపో మె